'రాత్రి'..ఎంత బావుంటుంది?

నీరవంగా సాగే నిశ్శబ్దం. నక్షత్రా తో నిండిన నీలాకాశం.., మంద్రంగా పరచుకున్న బెడ్‌లైట్ వెలుగులు..సే దీర్చే చిరుగాలి..

అన్నింటికంటే ముఖ్యం ఒంటరితనం!

ఎవ్వరూ లేని, ఏ ఒక్కరూ రాని ఒంటరిత !

# ఎంత బావుందీ రాత్రి!

పగలంతా అగ్నిపర్వతంలా లోలోనే మండిన గ డె. కన్నీటిరూపంలో చల్లారే ఘడియలు..సాధింపులు ద రింపులు ఏవీ వినిపించని ప్రశాంతమైన క్షణాలు.. ప్పు టివరకూ ఆపుకున్న కన్నీరు కళ్ళవాకిళ్ళలోంచి స్వే గా బైటకొచ్చి, చెక్కిళ్ళను ఓదార్చే నిమిషాలు..అం కే రాత్రి చాలా బావుంటుంది.

ఈ రాత్రి రాత్రిగానే వుండిపోతే ఎంత ం టుంది! తెల్లవారకపోతే ఇంకెంత బావుంట ది! అమ్మలా సేదదీర్చి..ఓదార్చేది రాత్రేకదా!

నిట్టూరుస్తూ, కిటికీ దగ్గరనుండీ కదలి మ ంచం మీద వాలింది అరుణ. ''అప్పుడే తెల్లవారకూడ ..'' ప్రతిరాత్రి కొన్ని వందలసార్లు అనుకుంటుంది.

కానీ, వేకువ ఆగుతుందా? భళ్ళున తెల్లవారుతుంది.

తన జీవితంలో నిజమైన చీకటి ఘడియలు ప్రారంభమవుతాయి.

★★★

గేటుకి తగిలించి వున్న సంచిలోని పాలప ట్లు తీసుకుని వెనక్కి తిరగబోతూ ఆగిపోయింది వర్ధ మ్మ. ముగ్గువెయ్యడం ముగించిన అరుణ లోపలికి ళ్ళ బోతూ అలికిడికి తలతిప్పి చూసింది.

పలకరింపుగా నవ్వింది వర్ధనమ్మ. బదులుగా మ నవ్వి, తలొంచుకుని వేగంగా లోపలికి వెళ్ళిపో ంది అరుణ. లోపలికి వెళ్ళిందాకా ఆమెనే చూస్తూ వు పో యిండి వర్ధనమ్మ. ''కుందనపు బొమ్మలా వుం ఆ దేవుడిలాంటి రాతరాసాడెందుకో ఆ పిల్ల నొసట ..'' నిట్టూరుస్తూ లోపలికి నడిచింది.

''అయ్యయ్యో..పాలన్నీ పొంగబెట్టేసా .నీ మొహం మండా! అన్నీ నాశనం చెయ్యడానికే ద రిం చావే ఈ ఇంటికి. ఏ క్షణాన కాలు పెట్టావో..కొం పల్ల కొడెంది..'' వంటింట్లో కూరగాయలు తరుగ న్న వర్ధనమ్మకి పక్కింటి నుండి అరుపులు స్పష్టంగా వబ డుతున్నాయి. తెల్లారిందిగా ఇక మొదలు తిట్లు, నా ర్ధాలు..పాపం ఆ పిల్ల ఎలా భరిస్తోందో..' అరుణ తల చుకున్న వర్ధనమ్మ మనసు కదలినట్టయింది.

తామీ ఇంట్లోకి వచ్చి నెలరోజులైంది. ఈ నె జు లుగా ఆవిడ అరుపులు, రాద్ధాంతాలు వింట టే, అరుణ పరిస్థితి పూర్తిగా అర్ధమైంది. ఆ నరకం ఆ అమ్మాయి ఎంతకాలం ఇలా వూపిరితో వుండగల నని పిస్తుంది వర్ధనమ్మకి..పక్కింట్లోంచి అరుపులు విన్న ప్రతీసారి!

''అయ్యో చోద్యం..చీపిరి అరిగిపోతుందో నేల అరిగిపోతుందో నన్నట్టు ఊడుస్తున్నావే ఇల్లు. ముప్పొద్దులా మెక్కుతావు. ఈసురోమని వుంటావు. అసలు దరిద్రమంతా నీ మొఖంలోనే వుందే..'' వింటున్న వర్ధనమ్మ మనసు చివుక్కుమంది. ఆవిడకి అంత ద్వేషం ఎందుకు ఆ అమ్మాయి మీద? ఏం తప్పు చేసిందని?

ఆలోచనల మధ్యే వంట పూర్తి చేసింది వర్ధనమ్మ. రోజూ గమనిస్తోంది తను ఆ అమ్మాయిని. తలొంచుకుని తన పని తాను చేసుకుపోతుంది. నోరు విప్పి మాట్లాడదు. తెల్లారే వాకిట్లో ముగ్గేసేటప్పుడు, మధ్యాహ్నం బట్టలు ఆరేసేటప్పుడు తప్ప కంటికి కనపడదు. గడప దాటి బైటికి రాదు. ఒక్కసారి పలకరించే అవకాశం కూడా దొరకడం లేదు. అరుణని చూస్తున్న కొద్దీ ఆలియని వాత్సల్యమేదో కలుగుతోంది వర్ధనమ్మకి. ఎలాగైనా ఓసారి అరుణని కలిసి మాట్లాడాలి. వర్ధనమ్మ దృఢంగా నిశ్చయించుకుంది.

★★★

గుడిమెట్లు ఎక్కుతున్న వర్ధనమ్మ సంతోషంగా చూసింది. ఎదురుగా వస్తున్న అరుణని చూసి!

''దర్శనం అయిందా అమ్మా?'' పలకరించింది.

ఆ పలకరింపు తన గుండెను ఏదో ఆర్ద్రతతో తాకినట్టనిపించింది అరుణకి.

మౌనంగా తలూపింది.

''ఒక్క నిమిషం తల్లి, నేనూ వచ్చేస్తానుండు కలిసి వెళ్దాం'' అంటూ హడావిడిగా గుళ్ళోకి వెళ్ళింది వర్ధనమ్మ. రెండు క్షణాల్లోనే అంతే హడావుడిగా వెనక్కితిరిగి

> **అరుణ జీవితం ఇక ఇంతేనా? ఎప్పటికీ ఇలా కన్నీటి వర్షంలో తడుస్తూ నిలబడాల్సిందేనా? కొన్ని బాధలు అలా నిర్వికారంగా అనుభవించడమే తప్ప పరిష్కార మార్గాలుండవా? కాదు. ఏదో చెయ్యాలి.తను ఒకప్పుడు అనుభవించిన బాధే ఇప్పుడు మరో ఆడపిల్ల అనుభవిస్తోంది. ఆ బాధను పోగొట్టడానికి తనేమీ చెయ్యలేదా? ఏదైనా సరే చెయ్యాలి.**

వచ్చింది.

''పదమ్మా'' అక్కడే నిలబడి వున్న అరుణ దగ్గరకొస్తూ అంది వర్ధనమ్మ.

''మేం మీ పక్క ఇంట్లోకి ఈమధ్యే వచ్చాం'' ఆప్యాయంగా అరుణ చేయి పట్టుకుంటూ అంది.

మౌనంగా నడుస్తోన్న అరుణ చిన్నగా నవ్వింది.

''కాస్సేపు ఇక్కడ కూర్చుందామా?'' వర్ధనమ్మ ఆగింది.

''హమ్మో వద్దండి. ఆలస్యమైతే మా అత్తగారు..'' అరుణ కళ్ళల్లో భయం స్పష్టంగా కనపడింది.

''ఇద్దరం కలిసే వెళ్ళాం కదా-నేను చెబుతాలే మీ అత్తగారికి-'' అరుణ ఏం మాట్లాడలేనట్టు నిస్సహాయంగా చూసింది.

''రామ్మా-ఇక్కడ కూర్చుందాం'' మంటపంలో ఓ పక్కగా కూర్చుంటూ, అరుణని కూడా తన పక్కనే కూర్చోబెట్టుకుంది. బొట్టులేకుండా బోసిగా వున్న అరుణ మొహం చూస్తుంటే కడుపు తరుక్కుపోయింది వర్ధనమ్మకి.

''అమ్మా, నాన్న ఎక్కడుంటారమ్మా? ఏ వూరు..?''

చెంపకు చారెడున్న అరుణ కళ్ళల్లో, రావాలా వద్దా అని తొంగిచూస్తున్న కన్నీళ్ళు.

''నాకు అమ్మ లేదండి. నాన్నగారు అన్నయ్య దగ్గర వుంటారు..''

''మరి నువ్వు ఇక్కడ..'' ఏం అడగాలో ఎలా అడగాలో తోచక ఆగిపోయింది వర్ధనమ్మ.

''నేను అక్కడే వుండటానికి ఒదిన ఒప్పుకోలేదు. మా అత్తగారు వాళ్ళు కూడా నన్నిక్కడే వుండమన్నారు..'' అరుణ నిర్లిప్తంగా అంది.

''నీ చేత ఇంటెడు చాకిరీ చేయించుకోడానికేమో..'' మనసులోనే అనుకుంది వర్ధనమ్మ.

ఇలాంటి కష్టంలో ఆడపిల్లకి తల్లిలేకపోవడం ఎంత లోటు..అరుణ మీద పుట్టెడు జాలితో కదలిపోయింది ఆమె.

''ఇక వెళ్దామండి..లేటవుతుంది..'' అరుణ భయంగా అంది.

''సరే..పద..'' లేచింది వర్ధనమ్మ.

''రోజూ వస్తావా గుడికి?'' నడుస్తూ అడిగింది.

''లేదండి. ఎప్పుడైనా..''

''మా అబ్బాయి ఆఫీసుకెళ్ళిపోయాక, పగలంతా నేనొక్కదాన్నే వుంటాను. నీ పనయ్యాక కాస్సేపు మా ఇంటికి రాకూడదూ?''

అరుణ నవ్వి వూరుకుంది.

''మీ అమ్మనే అనుకోమ్మా..అమ్మ దగ్గరకి వస్తున్నాననుకొని రోజూ కాస్సేపు రా..'' అరుణవైపు వాత్సల్యంగా చూస్తూ అంది.

వర్ధనమ్మ మాటల్లో కురుస్తున్న ఆప్యాయతనేదో అరుణ మనసు అపురూపంగా ఆలకించింది. ఆర్ద్రమైన అనుభూతిని చేజారిపోనివ్వకూడదన్న ఆత్రుతతో ఆమె

కళ్ళు రెపరెపలాడాయి. ఏదో చెప్పాలని నోరు తెరిచింది. గొంతుకేదో అడ్డుపడ్డట్టయ్యింది. ప్రయత్నించినా చెప్పాలనుకున్నదేదీ చెప్పలేకపోయింది.

అంతలో ఇల్లు రానే వచ్చింది. అరుణ దిగులుగా చూసింది వర్ధనమ్మ వైపు.


"ఎక్కడ పెత్తనాలు చేసొచ్చావు తల్లీ..ఇల్లు ఇప్పటికి కనబడిందా?"

అత్తగారి రంకెలతో అరుణ ఉలిక్కిపడి, గేటు తీసుకుని గబగబా లోపలికి వెళ్ళిపోయింది.

"నేనే వుండమన్నానండి...ఇద్దరం కలిసి రావచ్చని.." అందుకుంది వర్ధనమ్మ.

"ఎక్కడబడితే అక్కడే పాతుకుపోతుంది లెండి మా కోడలు.." వర్ధనమ్మతో నవ్వుతూ అని, అరుణవైపు ఉరిమి చూస్తూ వెనుకే వెళ్ళింది.

ఆ తర్వాత గంట వరకూ అరుణ మీద సాధింపులు, బెదిరింపులు, వినబడుతూనే వున్నాయి. "పాపం అరుణ..!" బాధపడింది వర్ధనమ్మ.



***

"పాపం, అరుణని చూస్తుంటే జాలేస్తోంది. పట్టుమని పాతికేళ్ళయినా లేవు. మోడులా బతుకుతోంది.." భాస్కర్‌కి అన్నం వడ్డిస్తూ అంది వర్ధనమ్మ.

"నిజమే. కానీ ఆ అమ్మాయి అలా ఎందుకు నోర్మూసుకుని వుంటుంది? ఎదురు తిరగొచ్చు కదా" అన్నం కలుపుకుంటూ అన్నాడు భాస్కర్.

"ఏ అండ చూసుకుని ఎదురు తిరుగుతుంది. పుట్టింటి అండ అసలే లేదు. పాపం తల్లి లేని పిల్ల. తలచుకుంటే కడుపు తరుక్కుపోతుంది."

"వాళ్ళత్తగారు మరీ రాక్షసిలా అలా కాల్చుకు తింటుందేం?"

"పెళ్ళయిన ఆర్నెల్లకే ఆ అబ్బాయి యాక్సిడెంట్‌లో పోయాడట. దానికి ఈ అమ్మాయి ఏం చేస్తుంది పాపం..ఆ కోపమంతా ఈ పిల్లమీదే చూపిస్తుంది. తప్పంతా కోడలిదే అయినట్టు...సూటిపోటి మాటలని బాధపెడుతుంది. ఈ నరకం ఆ పిల్లకి ఎంతకాలం రాసి పెట్టి వుందో.." వర్ధనమ్మ జాలిపడింది.

"తనని రోజూ కాస్సేపు మనింటికి రమ్మని చెప్పు. కాస్త రిలీఫ్‌గానైనా వుంటుంది."

"ఆ ముచ్చటా అయింది. ఆవిడ కోడలిని గడపదాటనివ్వదు. పోనీ గదా అని నేనే రెండు మూడుసార్లు వెళ్తే..అరుణని బైటికి రానివ్వలేదు. మాట్లాడనివ్వలేదు.."

"అలా జైల్లో వున్నట్లు ఆ అమ్మాయి మాత్రం ఎన్నాళ్ళుంటుందమ్మా? ఏదైనా పరిష్కారం ఆలోచించాలి కానీ.." భాస్కర్ భోజనం ముగించి లేస్తూ అన్నాడు.

పరిష్కారం..నిజమే ఏదైనా పరిష్కారం ఆలోచించాలి. కానీ ఏవిటది?

వర్ధనమ్మ ఆలోచనలో పడింది.

ఈ ఇంట్లోకి వచ్చి మూడు నెలలు అయింది. ఆ రోజు గుళ్ళో తప్ప అరుణతో మళ్ళీ మాట్లాడే అవకాశం దొరకలేదు. ఆమెని చూస్తున్న కొద్దీ వర్ధనమ్మకి తన గతం కళ్ళముందే పరచుకుంటూంది.

ఒకప్పుడు తనూ ఇదే స్థితిలో భర్తని పోగొట్టుకుని పసివాడైన భాస్కర్‌తో పుట్టింటికి చేరుకుంది. ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు ఒదినల మధ్య ఎన్నో బాధలనుభవించింది. ఎన్నో అవమానాల్ని, అవహేళనల్ని భరించింది. లేచింది మొదలు రాత్రి దాకా ఇంటెడు చాకిరి చేసింది. రవ్వంత ఆప్యాయతకైనా నోచుకోక, కమ్ముకున్న దిగులు మేఘాల మధ్య, ఎడతెరిపిలేని కన్నీటి వర్షంలో తడిసింది. భాస్కర్ చేతికంది వచ్చిందాకా నానా తిప్పలూ పడింది.

సరిగ్గా ఇప్పుడు అరుణ పరిస్థితీ అదే! అరుణ అనుభవిస్తున్న ఆవేదన ఏవిటో తన అణువణువుకూ తెలుసు.

అదో నరకయాతన..అదో మరణ వేదన!

అనుభవిస్తేగానీ తెలియనిది.

అరుణ జీవితం ఇక ఇంతేనా? ఎప్పటికీ ఇలా కన్నీటి వర్షంలో తడుస్తూ నిలబడాల్సిందేనా? కొన్ని బాధలు అలా నిర్వికారంగా అనుభవించడమే తప్ప పరిష్కార మార్గాలుండవా?

కాదు. ఏదో చెయ్యాలి.

తను ఒకప్పుడు అనుభవించిన బాధే ఇప్పుడు మరో ఆడపిల్ల అనుభవిస్తోంది. ఆ బాధని పోగొట్టడానికి తనేమీ చెయ్యలేదా?

ఏదైనాసరే చెయ్యాలి.

మోడువారిపోయిన జీవితం తిరిగి చిగురించాలి. దానికి తను సహకరించాలి.

ఆ రాత్రి వర్ధనమ్మకి చాలాసేపు నిద్ర పట్టలేదు. ఆలోచనల మధ్య అస్థిమితంగా గడిపింది. తెల్లవారుజామున, కారు చీకటిలో కాంతిరేఖలా ఆమె మనసులో ఓ ఆలోచన మెరిసింది.

***

"అమ్మా! వంట అయిపోయిందా?" వంటింట్లోకి వస్తూ అడిగాడు భాస్కర్.

"ఏరా..అప్పుడే ఆకలేస్తోందా? ఈవేళ ఆదివారం

**విశారద**

కదాని కాస్త తీరిగ్గా చేస్తున్నాను. ఒక్క అరగంటలో అయిపోతుంది..'' కూర కలియబెడ్తూ అంది వర్ధనమ్మ.

''ఆకలి కాదమ్మా..నీతో కొంచెం మాట్లాడాలి..'' కుర్చీలాక్కుని కూర్చుంటూ అన్నాడు.

కొడుకు వైపు ఆప్యాయంగా చూసింది వర్ధనమ్మ.

''ఏవిటో చెప్పు నాన్నా..''

''అరుణ మీద నీ అభిప్రాయం ఏవిటమ్మా?

ఆశ్చర్యంగా తలతిప్పి కొడుకువైపు చూసింది వర్ధనమ్మ.

''అరుణా...? ఆ పిల్లకేవిటి బంగారం! రాత బాగోక తన బతుకలా అయిపోయిందిగానీ..'' గ ంగా నిట్టూర్చింది.

''ఆ రాతను మనం మార్చకూడదామ్మా?'' ...ల్లగా అడిగాడు.

''అంటే..?'' వర్ధనమ్మకి కొడుకు మాటలు అర్ధం కాలేదు.

''నీకభ్యంతరం లేకపోతే అరుణని నీ కోడలిగా చేసుకుంటావా..?'' భాస్కర్ అసలు విషయాన్ని స..టిగా స్పష్టంగా చెప్పేసాడు.

''ఏ..వి..టీ?'' సంభ్రమాశ్చర్యాలతో చూసింది వర్ధనమ్మ.

కొన్ని రోజులుగా తన మనసులో చోటు చేసుకున్న ఆలోచనని కొడుకుతో ఎలా సంప్రదించాలా అని ఆలోచిస్తున్న తను, కొడుకే ఆ ప్రస్థావన తెచ్చి తన ఆలోచనకో రూపాన్ని తెచ్చినందుకు..వర్ధనమ్మ నోట మాట రాలేదు.

''చెప్పమ్మా..నీ ఇష్టానికి విరుద్ధంగా నేనే నిర్ణయం తీసుకోనని నీకు తెలుసుగా..''

తల్లి జవాబు కోసం ఎదురుచూస్తూ అన్నాడు భాస్కర్.

''నా మనసులో వున్న ఆలోచన నీకెలా తెలిసిందిరా నాన్నా..'' ఉద్వేగంగా అడిగింది.

''నేను నీ కొడుకునమ్మా..'' భాస్కర్ నవ్వాడు

''ఎంత మంచి నిర్ణయం తీసుకున్నావు కన్నా..'' వర్ధనమ్మ కళ్ళనీళ్ళ పర్యంతమైంది.

''అరుణలో నీ జీవితం, నీ కన్నీళ్ళే నాకు కనబడుతున్నాయమ్మా..అందుకే ఈ నిర్ణయం. ఎలాగైనా అరుణని కలసి ఈ విషయం మాట్లాడు..''

''వీలు చూసుకుని కలసి మాట్లాడతాను. ఒప్పిస్తాను కూడా..సరేనా?'' నవ్వుతూ అంది.

''మా మంచి అమ్మ..'' చిన్నపిల్లాడిలా అన్నాడు భాస్కర్.

వర్ధనమ్మ తృప్తిగా నవ్వుకుంది.

★★★

''లాభం లేదురా భాస్కర్. అరుణ అత్తగారు ఒప్పుకోవడం లేదు..'' వర్ధనమ్మ తన నిస్సహాయతను కొడుక్కి వెల్లడించింది.

''ఏం ఎందుకని? రాచి రంపాన పెట్టడానికి ఆవిడకి ఎవరూ వుండరనా?'' కోపంగా అడిగాడు భాస్కర్.

''అరుణ మరో పెళ్ళి చేసుకుని కళకళలాడుతూ వుండటాన్ని ఆవిడ సహించలేదు. అందుకే ఒప్పుకోదు. తలమాసిన దానికి మళ్ళీ పెళ్ళా? మా ఇంటా వంటా లేదు అంటోంది..''

''ఇక ఆవిడ సంగతి వదిలేయ్. నువ్వు డైరెక్టుగా అరుణని కలిసి మాట్లాడు''

''అసలా అవకాశమే దొరకడం లేదు. అరుణని వేయి కళ్ళతో కాపలా కాస్తుంది. ప్రతీ కదలికని గమనిస్తుంది. ఇది వరకటిలా అరుణని గుడికి పంపడం కూడా మానేసింది..''

''మైగాడ్ మరీ అంత దారుణమా? అలా అరుణని ఇంకొంత కాలం అలాగే వదిలేస్తే ఆ అమ్మాయి ఏమైపోతుందోననిపిస్తుందమ్మా..వాళ్ళకి తెలియకుండా అరుణని చేసుకోవడమే మార్గమనిపిస్తోంది. పెళ్ళి జరిగిపోయాక..ఇక వాళ్ళేం చేయగలరు..?''


''నాక్కూడా అదొక్కటే దారి అనిపిస్తోందిరా..'' సాలోచనగా అంది వర్ధనమ్మ.

''ఎలాగైనా అరుణని కలిసి ఈ విషయం మాట్లాడు. ధైర్యంగా ఆ ఇల్లొదిలి బయటకు రమ్మని విడమరచి చెప్పు.''

''ఈ రోజే సమయం చూసుకొని ఎలాగైనా మాట్లాడతాను..'' దృఢనిశ్చయంతో అంది వర్ధనమ్మ.

''నువ్వెన్ని బాధలు పడ్డావో..నా ఊహ తెలిసిన దగ్గర నుండీ చూస్తూనే వున్నానమ్మా..అప్పుడు నీవున్న స్థితిలోనే ఇప్పుడా అమ్మాయి వుంది. చేయూత నిచ్చి కొత్త జీవితాన్ని ఇవ్వడం..మనుషులుగా మన ధర్మం. ఆ అమాయకురాలి జీవితం ఇలా మొగ్గలోనే వాడిపోకూడదు. అందుకే అరుణని ఎలాగైనా కలిసి, ఒప్పించి. ఆ ఇంట్లోంచి బయటికి రప్పించుదాం. దారి తప్పిన బాటసారిలా నిశ్శబ్దంగా, నిస్తేజంగా వున్న తన జీవితానికో కొత్త వెలుగునిద్దాం..'' కించిత్ ఆవేశంగా అన్నాడు భాస్కర్.

కొడుకు మంచి మనసుని, సంస్కారాన్ని, అభ్యుదయ భావాల్ని మురిపెంగా చూసుకుంది వర్ధనమ్మ. అలాగే నన్నట్టు తలవూపింది కొడుకు మాటలకి.




''పెళ్ళికాగానే మనం వేరే వూరు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోదాం. ఇంకా ఆవిడ కళ్ళముందెందుకు?'' అన్నాడు.

''అలా వద్దు. ముందు అర్జంటుగా ట్రాన్స్‌ఫర్ చేయించుకో. వెళ్ళేటప్పుడు అరుణని కూడా తీసికెళ్ళిపోదాం. వెళ్ళగానే రిజిస్టర్ పెళ్ళి చేసుకోవచ్చు. ఇక్కడే పెళ్ళంటే ఆవిడ పడనివ్వకపోవచ్చు. అసలే అరుణంటే అరికాలి మంట నెత్తికెక్కుతుంది ఆవిడకి..''

''సరే..నువ్వు చెప్పినట్టే చేద్దాం..'' తల్లితో ఏకీభవించాడు భాస్కర్.

★★★

రాత్రి ఎంత బావుంటుంది?

చీకటింట్లో నక్షత్ర దీపాలు వెలిగేది రాత్రే!

మల్లెలు పూసేదీ రాత్రే!

వెన్నెలలు విరిసేది రాత్రే!

నరకంలోంచి తన బతుకు బైట పడిందీ ఈ రాత్రే

మోడువారిన తన జీవన ఉద్యానవనానికి అనుకోని అతిథిగా వసంతం వచ్చిందీ రాత్రే!

తెల్లవారుజామున మసక వెన్నెల్లో, వీధి మలుపు తిరుగుతున్న కార్లోంచి వెనక్కి తిరిగి చూసింది అరుణ..దూరంగా..దూరదూరంగా వెనక్కి జరిగిపోతోంది ఇల్లు.

''పోయిరావే తల్లి..పోయి రావమ్మా'' అంటూ దూరంగా జరిగిపోతున్న ఇల్లు తనకి వీడ్కోలు చెబుతున్నట్టుగా తోచింది. ఇంటి ముందున్న పారిజాతం చెట్టు పువ్వులు రాలుస్తూ-ఆశీస్సులందచేస్తోంది.

రాత్రంతా కురిసిన వెన్నెల్లో స్నానం చేసిన చెట్లన్నీ, కొమ్మల చేతులూపుతూ శుభాకాంక్షలంద చేస్తున్నాయి. మనసంతా సెలయేరులా ఉప్పొంగుతున్న ఆనందం.

ఆ తెల్లవారు జామున-చల్లటిగాలిలో ఏవో అనుభూతులు మనసంతా పరుచుకున్న వేళ...అతని సాన్నిహిత్యం ఆమెకి కొత్తగా వుంది! వింతగా వుంది!

కారు నిశ్శబ్దంగా..మెత్తగా సాగిపోతోంది..ఒక్క పక్క వర్ధనమ్మ, మరోపక్క భాస్కర్..ఒక కొండలా..ఒక అండలా, ఎంత నిశ్చింతగా వుంది!

తేలికపడ్డ మనసుతో కళ్ళు మూసుకుంది.

భుజం మీద ధైర్యాన్ని, ప్రేమనీ ఇచ్చే చిరు స్పర్శ..కళ్ళు తెరచి చూసింది అరుణ..కళ్ళలోకి చూస్తూ నవ్వాడు భాస్కర్.

ఆ నవ్వే తనలో ఆవరించిన నిరాశా నిశిని తరిమికొట్టిన వెలుగుకిరణం!

ఆనందం మందారమైన వేళ..ఆమె జీవిత నౌక ఆనందపు కెరటాల మీద తిరిగి సాఫీగా ప్రయాణం ప్రారంభించింది.

అరుణ సంతోషంగా, మనఃస్ఫూర్తిగా అనుకుంది..''ఎంత బావుందీ రాత్రి!'' ★